:: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 11.11.2020 ::

**01.** పల్లవి : గరుడాద్రి వేదాద్రి కలిమి ఈపె ।
సిరులొసగీ చూడరో చింతామణి ఈపె ॥ ॥ గరుడాద్రి ॥

**02.** చరణం : పాలజలధి పుట్టిన పద్మాలయ ఈపె ।
లాలిత శ్రీ నారసింహు లక్ష్మి ఈపె ।
మేలిమి లోకమాతయై మించిన మగువ ఈపె ।
ఈ లీల లోకములేలే ఇందిర ఈపె ॥ ॥ గరుడాద్రి ॥

**03.** చరణం : ఘన సంపదలొసగు కమలా కాంత ఈపె ।
మనసిజుగనిన రమాసతి ఈపె ।
అనిశము బాయని మహా హరిప్రియ ఈపె ।
ధన ధాన్య రూపపు శ్రీ తరుణి ఈపె ॥ ॥ గరుడాద్రి ॥

**04.** చరణం : రచ్చల వెలసినట్టి రమావనిత ఈపె ।
మచ్చిక గల అలమేల్మంగ ఈపె ।
ఇచ్చటి వేంకటాద్రినీ అహోబలముల నందు ।
నిచ్చలూ తావుకొనిన నిధానము ఈపె ॥ ॥ గరుడాద్రి ॥

\- - -